Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 294
పేజీలు : 3
బుధవారం 27.05.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## ప్రొఫెసర్ నాగేశ్వర్ రావును అరెస్ట్ చేసేందుకు

- సిద్ధమైన ఏపీ పోలీసులు



**టి మీడియా ,మే 26, హైదరాబాద్ బ్యూరో :**
జనసేన, పవన్ కల్యాణ్‌ను ఉద్దేశించి ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యలపై ఏపీ పోలీసులు అరెస్ట్ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం. ఆంధ్రా పోలీసులు వచ్చి అరెస్ట్ చేస్తారన్న వార్తల నేపథ్యంలో నాగేశ్వర్ రావు ఇంటి వద్ద తెలంగాణ పోలీసులను మోహరించారు.తెలంగాణ రాష్ట్రంలో అరెస్ట్ చేయాలంటే ఇక్కడి పోలీసుల అనుమతి ఉండాలని, లేకపోతే అది అక్రమ అరెస్టుగా పరిగణించాల్సి వస్తుందని చెప్తున్న విశ్లేషకులు అంటున్నారు.ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు అరెస్టుకు అనుమతి ఇస్తారా లేక అరెస్టును అడ్డుకుంటారా అని రాజకీయ వర్గాల్లో జోరుగా చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ అరెస్ట్ చేసేందుకు వస్తే హైకోర్టులో అరెస్ట్ కాన్సిల్ చేసేందుకు రిట్ పిటిషన్ దాఖలు చేసే ఆలోచనలో ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు ఉన్నట్లు సమాచారం.

# సింధు జలాలు

## పూర్తిగా వినియోగంలోకి

## రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

- చినాబ్-బియాస్ లింక్ టన్నెల్ కు కేంద్రం ఆమోదం



**టి మీడియా ,మే 26, ఢిల్లీ బ్యూరో :**
పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన కొన్ని నెలల తర్వాత, నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఇప్పుడు చినాబ్ నదికి సంబంధించిన రెండు ప్రధాన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. ఇవి భారత్?కు తన సొంత నీటి వనరుల వినియోగాన్ని బలోపేతం చేయడంతో పాటు ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌కు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రాజెక్టుల్లో ఒకటి హిమాచల్‌లో ఒక కీలకమైన సొరంగ ప్రాజెక్టు. దీనిని సరిగ్గా దశాబ్దం క్రితం అదే రాష్ట్రానికి చెందిన ఒక పరిశోధకుడు ప్రతిపాదించారు. ఈ క్రమంలోనే కేంద్రం ఆమోదించిన ప్రాజెక్టులు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.కేంద్రం ఆమోదం తెలిపిన వాటిలో ఒకటి హిమాచల్ ప్రదేశ్‌లోని చినాబ్-బియాస్ లింక్ టన్నెల్ ప్రాజెక్ట్. దీని అంచనా వ్యయం రూ. 2352 కోట్లు. ఈ ప్రాజెక్ట్ కింద చినాబ్ నది నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్ నదిలోకి మళ్లిస్తారు. చినాబ్ నీరు భారత్?కు చెందినప్పటికీ, సింధు జలాల ఒప్పందం కారణంగా గతంలో పాకిస్థాన్‌కు ప్రవహించేది. అయితే ఆ ఒప్పందాన్ని నిలిపివేసిన తర్వాత ఈ కొత్త ప్రాజెక్ట్ ద్వారా భారత్? ఇప్పుడు ఆ నీటి నుంచి ప్రయోజనం పొందుతుందని నిపుణులు భావిస్తున్నారు.ఇక రెండో ప్రాజెక్ట్ జమ్మూ కశ్మీర్‌కు సంబంధించినది. ఇందులో భాగంగా సలాల్ డ్యామ్ ప్రాజెక్ట్ వద్ద పూడికతీత పనులు చేపడతారు. ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం రూ. 268 కోట్లు. మొత్తం రూ. 2600 కోట్లకు పైగా విలువైన ఈ రెండు ప్రాజెక్టుల వల్ల హిమాచల్ ప్రదేశ్‌కు గణనీయమైన ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడుతున్నారు. బియాస్ నది నిరంతరం ప్రవహించడంతో విద్యుత్ ఉత్పత్తి పెరిగి ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న హిమాచల్?కు లాభం జరిగే అవకాశం ఉందని తెలిపారు.

### ప్రాజెక్ట్ పూర్తి వివరాలు

చినాబ్- బియాస్ అనుసంధాన సొరంగ ప్రాజెక్ట్ హిమాచల్ ప్రదేశ్?లోని లాహౌల్-స్పితి గిరిజన జిల్లాలో రానుంది. నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ చేపట్టనున్న ఈ ప్రాజెక్టులో 8.7 కిలోమీటర్ల పొడవైన సొరంగం నిర్మాణం కూడా ఉంటుంది. ఇది పూర్తయిన తర్వాత చినాబ్ బేసిన్‌లోని అదనపు నీటిని హిమాచల్‌లోని బియాస్ నది వ్యవస్థలోకి మళ్లిస్తారు. ఈ సొరంగం రెండు బేసిన్‌ల మధ్య నదులను అనుసంధానించే ప్రాజెక్ట్?లో కీలకం. చినాబ్ ఉపనది అయిన చంద్రభాగ నది నుంచి నీటిని జల నిర్మాణాలు, సొరంగాల ద్వారా బియాస్ బేసిన్ వైపు మళ్లిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగంగా లాహౌల్ లోయలో చంద్ర నదిపై 19 మీటర్ల ఎత్తైన బ్యారేజీని నిర్మించే ప్రతిపాదన కూడా ఉంది. దీని మళ్లింపు కేంద్రం కోక్సర్ గ్రామం సమీపంలో ఉంటుంది.

### హిమాచల్‌కు చెందిన నిపుణుడి కృషి

చినాబ్ ఉపనది చంద్రభాగ నదికి సంబంధించిన ఒక ఆలోచనను సెంటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ శర్మ ప్రతిపాదించారు. పాకిస్థాన్‌తో సింధు జలాల ఒప్పందంలో మార్పుల కోసం నిరంతరం పోరాడుతున్న ఆయన, జాతీయ ప్రయోజనాల దృష్ట్యా తన ప్రతిపాదనలతో ప్రధానమంత్రి కార్యాలయానికి (పీఎంఓ), జలవనరుల మంత్రిత్వ శాఖకు సమర్పించారు. తాజాగా ఈ రెండు కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపడంతో హిమాచల్ నిపుణుడి ఆలోచనకు రూపం దాల్చింది

"చినాబ్, వితస్తా (జీలం) నదులు భారతదేశంలోనే ఉద్భవిస్తాయి. సింధు జలాల ఒప్పందం అనేది ఆచరణ సాధ్యం కానిది. ఇది భారత్? తన సొంత జలవనరులను పూర్తిగా వినియోగించుకోకుండా అడ్డుకుంది. పహల్గాం దాడి తర్వాత భారత్? ఆ ఒప్పందాన్ని నిలిపివేసి సరైన పని చేసింది. ముఖ్యంగా అంతర్జాతీయ ఒత్తిడికి లొంగలేదు." అని ప్రవీణ్? శర్మ అన్నారు.2016లో తాను రాసిన ఒక వివరణాత్మక వ్యాసం ద్వారా ఈ ఒప్పందంపై కేంద్రం దృష్టిని మొదటిసారిగా వెళ్లిందని శర్మ చెప్పారు. పంజాబ్, హరియాణల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న సట్లెజ్-యమునా లింక్ వివాదానికి కూడా ఆయన ఈ ప్రాజెక్టును ప్రస్తావించారు. "భాక్రా డ్యామ్‌లో తగినంత నీరు అందుబాటులో ఉంటేనే ఈ కాలువ సరిగ్గా పనిచేయగలదు. లాహౌల్-స్పితిలోని చంద్రభాగ నది నుంచి నీటిని ఒక సొరంగం ద్వారా బియాస్‌లోకి మళ్లించినట్లయితే ఇది సాధ్యమవుతుంది." అని అన్నారు. చంద్రభాగ నదీ పరివాహక ప్రాంతం 11,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని శర్మ అంచనా వేశారు. లాహౌల్‌లోని ఛత్రు వద్ద ఒక చిన్న ఆనకట్ట నిర్మించి చంద్ర నదిని మనాలి వైపు మళ్లిస్తే, 700 మీటర్ల ఎత్తులో కేవలం 8 కిలోమీటర్ల సొరంగం ద్వారానే 3,000 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని వివరించారు.



### పంజాబ్-హరియాణ జల వివాదం

పంజాబ్, హరియాణల మధ్య వివాదం రావి, బియాస్ నదుల నీటి పంపిణీ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఈ వివాదానికి అతిపెద్ద అంశం సట్లెజ్-యమునా లింక్ కాలువ ప్రాజెక్ట్. 1966లో పంజాబ్ నుంచి హరియాణను వేరు చేసిన తర్వాత ఈ వివాదం ప్రారంభమైంది. ఇది నదీ జలాల పంపిణీపై విభేదాలకు దారితీసింది. 1976లో పంజాబ్, హరియాణలకు చెరో 3.5 ఎం ఏ ఎఫ్ అదనపు రావి-బియాస్ జలాలను కేంద్రం కేటాయించింది. తర్వాత 1981లో పంజాబ్, హరియాణ, రాజస్థాన్ రాష్ట్రాలు జల-పంపకం ఒప్పందాన్ని అమలు చేయడానికి ఒక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఈ ఒప్పందం కిందనే ఎస్ వైఎల్ కాలువ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. ఈ ప్రతిపాదిత కాలువ 214 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ఈ కాలువ ద్వారా పంజాబ్ నుంచి హరియాణకు రావి-బియాస్ నదుల నుంచి నీటిని సరఫరా చేయాల్సి ఉంది. దీని మొత్తం పొడవులో 122 కిలోమీటర్లు పంజాబ్‌లో, 92 కిలోమీటర్లు హరియాణలో నిర్మించాల్సి ఉంది.హరియాణ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నిర్మాణాన్ని చాలా కాలం క్రితమే పూర్తి చేసింది. అయితే, పంజాబ్ 1982లో నిర్మాణం ప్రారంభించినప్పటికీ, ఆ తర్వాత పనులను నిలిపివేసింది. 1990లో ఈ కాలువ చీఫ్ ఇంజనీర్ హత్యకు గురవడంతో నిర్మాణం నిలిచిపోయింది. పూర్తయిన కాలువలోని కొన్ని భాగాలను ఆ తర్వాత మట్టితో పూడ్చివేశారు.

## భారత్, అమెరికా మధ్య

# డీల్

## కీలక ఖనిజాలు, అరుదైన లోహాల

- సరఫరాపై ఒప్పందం ఖరారు



**టి మీడియా ,మే 26, ఢిల్లీ బ్యూరో :**
వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాల మైనింగ్?, ప్రాసెసింగ్?, వాటి సురక్షిత సరఫరాలే లక్ష్యంగా భారత్?-అమెరికాలు మంగళవారం చారిత్రాత్మక ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశాయి. అంతర్జాతీయంగా తీవ్రమైన పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈ ఒప్పందానికి అత్యంత వ్యూహాత్మక ప్రాధాన్యత ఉందని భారత విదేశాంగ మంత్రి ఎస్?.జైశంకర్? పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక చర్చలు, అలాగే క్వాడ్? విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ మైలురాయి లాంటి ఒప్పందాన్ని అధికారికంగా ప్రకటించారు.ఒప్పందంపై సంతకాలు చేసిన అనంతరం విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ, "వ్యూహాత్మక ఖనిజాలు (క్రిటికల్ మినరల్స్?), అరుదైన లోహాలు (రేర్ ఎర్త్ ఎలిమెంట్స్?) మైనింగ్?, ప్రాసెసింగ్?, వాటి సరఫరాలను సురక్షితం చేసేందుకుగాను ఈ రోజు భారత్-అమెరికా ద్వైపాక్షిక ఫ్రేమ్?వర్క్?పై సంతకాలు చేస్తున్నాము" అని ప్రకటించారు. క్వాడ్ సమావేశంలోనూ ఈ అంశంపై చర్చించామని ఆయన గుర్తు చేశారు. ఈ అరుదైన వనరులను సురక్షితం చేసుకోవడం అనేది అత్యంత కీలకమైన విషయమని అన్నారు. ఇది ద్వైపాక్షికంగా అయినా, క్వాడ్ వేదిక ద్వారా అయినా లేదా ఒకే రకమైన ఆలోచనలు గల దేశాల విస్తృత కూటమి ద్వారా అయినా సరే, వీటిని సురక్షితం చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన నొక్కి చెప్పారు. అంతేకాదు, ఇరుదేశాల మధ్య కుదిరిన ఈ ఒప్పందం కేవలం మైనింగ్?, ప్రాసెసింగ్?లకే పరిమితం కాకుండా, రీసైక్లింగ్?కు కూడా విస్తరిస్తామని జైశంకర్ వెల్లడించారు. వీటిపై ఇరుదేశాలు పెట్టుబడులను కూడా పెంచుతాయని స్పష్టం చేశారు. "ఈ ఒప్పందం ఒక స్థిరమైన, వైవిధ్యభరితమైన సప్లై చైన్?లను బలోపేతం చేస్తుంది. అంతేకాదు ఫైనాన్సింగ్? (ఆర్థిక సాయం), వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాల విషయంలో పరస్పరం సహకరించుకోవడానికి మాకు సహాయపడుతుంది" అని జైశంకర్ పేర్కొన్నారు. ఢిల్లీ-వాషింగ్టన్ మధ్య క్రమంగా బలపడుతున్న భాగస్వామ్యానికి ఈ ఒప్పందమే ఒక నిదర్శనమని జైశంకర్ అన్నారు. "ప్రస్తుత ప్రపంచంలో ఎన్నో సవాళ్లు, మరెన్నో అవకాశాలు ఉన్నాయి. ఇలాంటి తరుణంగా మన మధ్య సహకారం ఎంత బలంగా ఉందో చాటిచెప్పడానికి ఇదొక స్పష్టమైన సంకేతం" అని పేర్కొన్నారు.

### ఇరుదేశాలకు లాభమే!

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ, యూఎస్?కు భారతదేశం ఎంతో కీలకమైన భాగస్వామి అని అన్నారు. ఈ ఒప్పందం ఇరుదేశాల బంధానికి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. "గడచిన కొద్ది రోజులుగా ఇక్కడ పర్యటిస్తున్న నేను అమెరికా-భారత్? వ్యూహాత్మక కూటమి గురించి, అది అమెరికా జాతీయ ప్రయోజనాలకు ఎంత ముఖ్యమైనదో నిరంతరం చెబుతూనే ఉన్నాను. ఈ రోజు కుదిరిన ఒప్పందమే దానికి ప్రత్యక్ష నిదర్శనం" అని అన్నారు. భారత్?, అమెరికాలు తమ ఆవిష్కరణల ఆర్థిక వ్యవస్థలకు (ఇన్నోవేషన్ ఎకానమీ) అవసరమైన వ్యూహాత్మక ఖనిజాలు, అత్యంత అరుదైన లోహాలను, వాటి సరఫరా గొలుసులను సురక్షితం చేయడం ద్వారా సమాన వ్యూహాత్మక ప్రయోజనాలు కలిగి ఉన్నాయని రూబియో నొక్కి చెప్పారు.

### చైనా గుత్తాధిపత్యానికి చెక్?

హై-టెక్? ఎలక్ట్రానిక్స్?, క్లీన్ ఎనర్జీ టెక్నాలజీస్?, రక్షణ వ్యవస్థలు, ఈవీ తయారీలో ఈ వ్యూహాత్మక ఖనిజాలు, అరుదైన లోహాలు అత్యంత కీలకంగా ఉన్నాయి. ప్రస్తతం చైనా వీటి గ్లోబల్ ప్రాసెసింగ్ మార్కెట్లో ఏకచ్ఛాత్రాధిపత్యం చెలాయిస్తోంది. అందుకే చైనాపై ఆధారపడడాన్ని తగ్గించుకోవడానికి, సప్లై చైన్?లను వైవిధ్యపరచడానికి అంతర్జాతీయంగా జరుగుతున్న ప్రయత్నాల్లో భాగంగానే ఈ చారిత్రాత్మక డీల్?ను భారత్?-అమెరికాలు కుదుర్చుకున్నాయి.

అది చట్టవిరుద్ధం

మరోవైపు, హార్మూజ్ జలసంధి గుండా వెళ్లే నౌకలపై ఇరాన్? సుంకాలు విధించేందుకు సిద్ధపడడంపై రూబియో మండిపడ్డారు. ఎలాంటి ఆంక్షలు లేని స్వేచ్ఛా నౌకాయానాన్ని ఆయన డిమాండ్ చేశారు. "హార్మూజ్ జలసంధి అనేది ఎలాంటి సుంకాలు లేకుండా ఉచితంగా తెరచి ఉండాలి. ప్రపంచంలో ఒక్క ఇరాన్ మినహా మరే దేశం కూడా ఈ టోలింగ్ విధానాన్ని అంగీకరించడం లేదు. ప్రస్తుతం హార్మూజ్ జలసంధి వద్ద జరుగుతున్నది చట్టవిరుద్ధం, నిబంధనలకు విరుద్ధం. అది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు" అని రూబియో ఆగ్రహం వ్యక్తం చేశారు.'

# బాగా పనిచేస్తే ప్రశంసలు

- నిర్లక్ష్యం వహిస్తే ఓరియంటేషన్? క్లాసులు: సీఎం చంద్రబాబు

**టి మీడియా ,మే 26, అమరావతి బ్యూరో :**
సాంకేతిక పరిజ్ఞానం అందరికీ పూర్తిగా అందుబాటులో ఉన్న ఈ రోజుల్లో నిబంధనల పేరుతో ఫైళ్లను నిలిపివేయడం ఆమోద యోగ్యం కాదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రభుత్వ పరిపాలన వేగాన్ని పెంచే లక్ష్యంతో ఆయన కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన రియల్-టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ఆర్‌టీజీఎస్) ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో అధికారుల వైఖరి పట్ల ముఖ్యమంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పనుల్లో అధికారులు చురుకుగా పని చేయాలని నిర్ణయించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



### ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

సేవలు ప్రజలకు మరింత వేగంగా చేరేలా కాలం చెల్లిన ప్రభుత్వ నిబంధనలను సవరించడానికి తక్షణమే ఒక కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారు. బాగా పనిచేసే అధికారులను ప్రశంసిస్తామని నిర్లక్ష్యంగా వ్యవహరించే వారు ఓరియెంటేషన్ తరగతులకు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి శాసనసభ నియోజకవర్గానికి నియమించిన నోడల్ అధికారుల సేవలను పూర్తిగా వినియోగించుకోవాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఏడాదిలోగా రెవెన్యూ సంబంధిత సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని ప్రభుత్వం ప్రజలకు హామీ ఇచ్చిందని అయితే ఆ సమయం ఇప్పటికే గడిచిపోయిందని ఆయన అధికారులకు గుర్తు చేశారు.

### సైబర్ నేరాలను అరికట్టడానికి పటిష్టమైన వ్యవస్థ

ముఖ్యంగా కుటుంబ కలహాల కారణంగా నిలిచిపోయిన భూ వివాదాలను మానవతా దృక్పథంతో కౌన్సెలింగ్ అందించడం ద్వారా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు. కుల ధృవీకరణ పత్రాలు పొందడానికి విద్యార్థులు, సాధారణ ప్రజలు ఇకపై ఆఫీసుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఈ ధృవీకరణ పత్రాలను వారు నేరుగా ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు వీలుగా నిబంధనలు రూపొందించాలని ఆయన ఆదేశించారు.సైబర్ నేరాలను అరికట్టడానికి పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆర్‌టీజీఎస్?తో సమర్థవంతమైన సమన్వయం ఉండేలా ప్రతి ప్రభుత్వ శాఖలో ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. సైబర్, ఆర్థిక నేరాల నియంత్రణకు యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై చర్చించారు. సైబర్ నేరగాళ్లు ఇతరుల బ్యాంకు ఖాతాలను దుర్వినియోగం చేయకుండా నిరోధించే చర్యలు 'గోల్డెన్ అవర్' భావన ఇలా సైబర్ విధానం, ఇతర సంబంధిత అంశాలపై చర్చలు జరిగాయి. వీటన్నిటినీ కచ్చితంగా అమలు చేసే విధంగా అధికారులు అవసరమైన చర్యలు తీసుకొవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, పలువురు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# క్యాసినో, మట్కాకు బానిసలను చేస్తున్న దళారులు

## ప్రత్యేక వాహనాలు, విమానాల్లో తీసుకెళ్తున్న వైనం

**టి మీడియా , మే 26, హైదరాబాద్ బ్యూరో :**
వ్యాపారులు, ఉద్యోగులు, రైతులనే లక్ష్యంగా కొంతమంది దళారులు కొత్త దందాకు తెరలేపారు. మంచిగా ఆస్తి పాస్తులున్న వారిని మచ్చిక చేసుకుని గోవా ట్రిప్పు అని చెప్పి తీసుకెళ్తున్నారు. అక్కడ వారితో క్యాసినో, జూదం, మట్కా వంటి చట్టవ్యతిరేకమైన ఆటలు ఆడిస్తున్నారు. జల్సాలకు, జూదానికి వారిని కట్టుబానిసలుగా మారుస్తున్నారు. దీంతో బాధితులు రూ.లక్షల్లో నష్టపోయి అప్పులు చేస్తున్నారు. ఈ కొత్త రకం దందా ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్?నగర్? జిల్లాలో విస్తరించడం ఆందోళన కలిగిస్తోంది.మక్తల్ ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తికి జూదంపై విపరితమైన ఆసక్తి ఉంది. అతడి బలహీనత తెలుసుకుని గోవాకు తీసుకెళ్లి అక్కడ జూదం, క్యాసినో ఆడించారు. దీంట్లో దాదాపు రూ.9 లక్షల వరకు డబ్బులు పోగొట్టుకున్నాడు. అప్పులు తీర్చేందుకు ఉన్న ఇల్లు, ఆస్తులను కూడా అమ్మాల్సిన పరిస్థితి వచ్చింది. ఒకప్పుడు ఉన్నతంగా బతికిన ఆయన ఇప్పుడు కూలీగా మారిపోయాడు.

మద్దూరుకు చెందిన ఓ వ్యక్తి కొందరు గోవాకు తీసుకెళ్తున్నట్లు తెలుసుకొని వారితో కలిశాడు. అక్కడ జూదం ఆడి రూ.లక్షల్లో డబ్బులు నష్టపోయాడు. అప్పు తీర్చేందుకు తన వ్యవసాయ భూమిని కూడా తాకట్టుపెట్టాల్సి వచ్చింది. ఇలా నష్టపోయిన వారు పదుల సంఖ్య ఉన్నా తమ పరువు పోతుందని బయటకు రాకుండా జాగ్రత్త పడుతున్నారు.నారాయణపేటకు చెందిన ఓ బిజినెస్? చేసే వ్యక్తిని సైతం రొంపిలోకి దింపారు. అతడికి మద్యంతో విందు ఏర్పాటు చేయించి మత్తులో క్యాసినో ఆడించారు. ఇలా రెండు, మూడు సార్లు గోవాకు వెళ్లడంతో పూర్తిగా దివాలా తీశారు. ఆభరణాలు, ప్రాపర్టీస్ అమ్ముకోవాల్సి వచ్చింది.

### ప్యాకేజీల పేరిట

గోవాలో బీచ్‌లు, అక్కడి పర్యావరణ పచ్చటి అందాలు చూపెట్టేందుకు కొందరు స్పెషల్ ప్యాకేజీలతో 10 నుంచి 20 మందిని ఒక్కో బ్యాచ్‌గా ఏర్పాటు చేసి తీసుకెళ్తున్నారు. ప్రత్యేక కార్లు, మినీ బస్సులతో పాటు ఆకర్షనీయంగా ఉండటానికి విమానాల్లోనూ తీసుకెళ్తున్నారు. రూ.50 వేల నుంచి రూ.2 లక్షల వరకు డిపాజిట్లు ముందే తీసుకుంటున్నట్లు తెలుస్తోంది.జూదం, మట్కాపై తెలంగాణలో నిషేధం ఉండటంతో అమాయకులను గోవాకు తీసుకెళ్తున్నారు. హోటళ్లు, రిసార్టులు బుకింగ్ చేసి రెండు నుంచి మూడు రోజుల మకాం వేసి టూరిస్టు ప్రాంతాలను చూపించి నెమ్మదిగా క్యాసినో, జూదం, మట్కావైపు అలవాటు చేయిస్తున్నారు. మద్యం అక్కడ తక్కువ ధరలకు లభించడంతో మత్తులోకి లాగుతున్నారు. ప్యాకేజీలో భోజనం, రూమ్, తాగినంత మద్యం ఫ్రీ అని ఆఫర్లు పెడుతున్నారు. ఎక్కువగా మక్తల్, నారాయపేట, కొడంగల్ తదితర ప్రాంతాల్లో ఈ వ్యవహారం నడుస్తోంది.




### దండిగా కమీషన్లు

హైదరాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట తదితర ప్రాంతాల్లో దీనికి ప్రత్యేకంగా ఏజెంట్లను నియమించినట్లు తెలుస్తోంది. గోవాలోని క్యాసినో, బార్లు, రిసార్టుల వారితో ముందే ఒప్పందాలు చేసుకుని ఒక్కో ట్రిప్పుకనుగుణంగా కమీషన్లు తీసుకుంటున్నారు. ప్రయాణ ఛార్జీల కింద, రూమ్ రెంట్ పేరిట అదనంగా వసూలు చేస్తున్నారు. డబ్బులు లేవని చెబితే అప్పులు ఇచ్చీ మరీ తీసుకెళ్తున్నారని కొంతమంది చెబుతున్నారు.

### ఆర్థికంగా చితికిపోతున్నారు

గోవాకు వెళ్లొచ్చిన వారిలో చాలా మంది ఆర్థికంగా నష్టపోయినవారే. విలువైన ఆస్తులు, భూములు అమ్ముకుని దివాలా తీస్తున్నారు. కుటుంబ సభ్యుల వ్యక్తిగత నగలు, ఆభరణాలు అమ్ముకునే పరిస్థితికి దిగజారుతున్నారు. అప్పులు చెల్లించకుంటే దళారులు నేరుగా బెదిరింపులకు పాల్పడుతున్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఉద్యోగులను కూడా ఈ ఊబిలోకి దించుతున్నారు.

# రూ.1.1 లక్షల కోట్ల డిపాజిట్లు!

- క్లెయిమ్ చేసుకునే వారు లేక
- బ్యాంకుల్లో మూలుగుతున్న నగదు?

**టి మీడియా ,మే 26, హైదరాబాద్ బ్యూరో :**
దేశంలో ఎవరూ పట్టించుకోకుండా మిగిలిపోతున్న ఆర్థిక ఆస్తులు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం సమర్పించిన తాజా గణాంకాల ప్రకారం 2025-26 ఆర్థిక సంవత్సరం ముగింపు నాటికి క్లెయిమ్ చేయని ఆస్తుల విలువ ఏకంగా రూ.1.1 లక్షల కోట్లకు చేరిందంటే నిధుల విషయాన్ని అర్థం చేసుకోవచ్చు. పలు బ్యాంకులు, బీమా సంస్థలు, ఈక్విటీ మార్కెట్లలో యజమానుల జాడలేక ఈ నిధులు అంతకంతకూ పేరుకుపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం 'మీ డబ్బు-మీ హక్కు'వంటి ఎన్నో అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేసినా, క్లెయిమ్?లు మాత్రం ఆశించినంత స్థాయిలో పెరగడం లేదు.

**ఎక్కడ ఎంతెంత సొమ్ము పేరుకుపోయింది?**
అన్?క్లెయిమ్డ్? డిపాజిట్లలో మొత్తం రూ.1.1 లక్షల కోట్లు ఉంటే అందులో అత్యధికంగా రూ.83 వేల కోట్లు వివిధ బ్యాంకుల్లో డిపాజిట్ల రూపంలో ఉన్నాయి. వీటితో పాటు రూ.10,000 కోట్లు ఈక్విటీ పెట్టుబడులు, మరో రూ.14,000 కోట్లు లైఫ్? ఇన్సూరెన్స్ పాలసీల రూపంలో క్లెయిమ్? చేయకుండా ఉన్నాయి. ప్రస్తుతం డిపాజిట్లు వివిధ నియంత్రణ సంస్థల ఆధీనంలో ఉన్నాయి. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా తన పరిధిలోని నిధులను డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్‌లో ఉంచగా, మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ, ఈక్విటీ నిధులను ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్ (ఐపీఈఎఫ్)లో పెట్టింది.


**అసలు సమస్య ఎక్కడ?**
ఈ సమస్య ప్రధానంగా 'నో యువర్ కస్టమర్' గురించి తెలుసుకోండి' (కేవైసీ) ప్రక్రియను డిజిటల్‌గా కాకుండా, పత్రాల రూపంలో నిర్వహించిన పాత అకౌంట్లకు సంబంధించింది. పాన్, ఆధార్‌కార్డుల అనుసంధానానికి ముందు, ఖాతాలను చేతిరాతతో ఎంటర్ చేశారు. కొన్ని పేర్లలో అక్షర దోషాలు, తాత్కాలిక అడ్రస్?లు మాత్రమే ఉన్నాయి. ఇప్పుడు లబ్ధిదారులు ఆ నిధులను విత్?డ్రా చేసుకోవడానికి డిజిటల్ కేవైసీని అనుసంధానించాలని చూసినప్పుడు, పాత రికార్డులకు ప్రస్తుత వివరాలకు మధ్య ఉన్న అంతరాలు ప్రస్తుతం సవాల్?గా మారుతున్నాయి. పాత అకౌంట్లో నామినీ వివరాలు లేకపోవడం వల్ల, యజమాని మరణించాక వారసులు ఆఫీస్?ల చుట్టూ తిరగాల్సి వస్తోంది.

**నిరూపణ సవాలుగా**
ఇది కేవలం నిలిచిపోయిన అకౌంట్ల సమస్య ఒక్కటే కాదు. ఇది అర్హత నిరూపణ సమస్యగా మారుతోందని బ్యాంకింగ్ రంగంలోని నిపుణులు పేర్కొంటున్నారు. వారసులకు హక్కు ఉన్నప్పటికీ, గుర్తింపు కొనసాగింపును, అర్హతను నిరూపించుకునేందుకు రకరకాల అఫిడవిట్లు, ఇండెమ్నిటీ పేపర్లు సమర్పించడం వారికి పెను భారంగా మారుతోంది. ముఖ్యంగా అసలైన ఖాతాదారులే ఉన్నా, వయసు పైబడటం వల్ల సంతకాలు మారడం, వేలిముద్రలు సరిగా పడకపోవడం, మతిమరుపు, నరాల సంబంధిత వ్యాధులు ఈ సమస్యను మరింత జఠిలం చేస్తున్నాయి. వాస్తవ ఖాతాదారులు



మరణిస్తే, వారి వారసులకు ఆయా పెట్టుబడుల వివరాలు తెలియకపోవడం, వివరాల్లో పొరపాట్ల వల్ల కేవైసీకి సరిపోకపోవడంతో వాటి గురించి ఏ మాత్రం తెలియడం లేదని బ్యాంకు సిబ్బంది చెబుతున్నారు.

**అవగాహన కల్పిస్తున్నా లేని ఆశించిన ఫలితం**
ప్రభుత్వం పాలసీలను సరళతరం చేస్తూ డిపాజిట్ క్లెయిమ్?లను ప్రోత్సహించేందుకు ఉద్గమ్ వంటి ప్రత్యేక డిజిటల్ ప్లాట్?ఫాంలను అందుబాటులోకి తెచ్చింది. గతేడాది ఆర్‌బీఐ, సెబీ సంయుక్తంగా చేపట్టిన 'మీ డబ్బు-మీ హక్కు' పేరిట దేశ వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాయి. దీనిద్వారా సుమారు రూ.5,777 కోట్ల విలువైన ఆస్తులను లబ్ధిదారులకు తిరిగి ఇచ్చేశారు, క్లెయిమ్? చేయని నిధులను వెలికితీయడం ప్రస్తుతం ఇంకా పెద్ద సవాలుగా మారింది.



# మద్యం ధరలు పెంచొద్దు..

- సిరిసిల్ల కలెక్టర్‌కు మందుప్రియుల రిక్వెస్ట్

**టి మీడియా ,మే 26, సిరిసిల్ల :**
మద్యం ధరలు పెంచవద్దని మద్యం ప్రియుల పేరుతో రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌కు రాసిన వినతిపత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇది కేవలం సరదా లేఖనా? లేక పెరుగుతున్న జీవన వ్యయాలపై కొందరి ఆవేదనా? అన్న చర్చ మొదలైంది. అయితే రాష్ట్రంలో ఇప్పటికే ఇతర రాష్ట్రాల కంటే మద్యం ధరలు ఎకువగా ఉన్నాయని, ప్రభుత్వం మరోసారి 20 నుంచి 30శాతం ధరలు పెంచే ఆలోచన చేస్తున్నదని, ధరల పెంపును నిలిపివేసేలా ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కలెక్టర్‌ను లేఖలో కోరినట్టు ఉన్నది. కాగా, ఈలేఖ నిజంగా కలెక్టర్ కార్యాలయానికి చేరిందా? లేదా? అనేది స్పష్టత లేకపోయినా.. సోషల్ మీడియాలో మాత్రం చక్కర్లు కొడుతున్నది. "ఇతర సమస్యలపై నోరు మెదపకపోయినా.. మద్యం ధరలపై మాత్రం కొందరు వెంటనే స్పందిస్తున్నారు" అంటూ కొందరు నెటిజన్లు వ్యంగ్యంగా కామెంట్లు చేస్తున్నారు.

# కోమాలో తల్లిదండ్రులు

- అన్నకు చెల్లె అంత్యక్రియలు



**టి మీడియా ,మే 26, భద్రాద్రి కొత్తగూడెం :**
ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు కోమాలోకి వెళ్లగా, అన్న మృతి చెందాడు. అయితే రెండు రోజులపాటు వేచిచూసిన చెల్లెలు, తల్లిదండ్రులు ఇంకా కోమాలోనే ఉండటంతో దిక్కుతోచనిలో స్థితి లో అన్నకు అంత్యక్రియలు చేసిన విషాదకర ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలో సోమవారం చోటుచేసుకున్నది. వివరాలిలా ఉన్నా యి. కరకగూడెం మండల కేంద్రానికి చెందిన ఆడెపు సతీశ్‌కు భార్య స్వప్న, కొడు కు మనోహర్, కూతురు మాధురి ఉన్నారు. సతీశ్‌కు కొంతకాలం క్రితం జరిగిన ప్రమాదంలో తలకు గాయం కాగా, వైద్యులు శస్త్రచికిత్స చేశారు. ఈ క్రమంలో దాని పరీక్షలు చేయించుకునేందుకు భార్య స్వప్న, కొడుకు మనోహర్ (19)తో కలిసి ఆటోలో భద్రాచలం బయల్దేరారు. ఆటో బూర్గంపహాడ్ మండలం కోయగూడెం సమీపంలోకి రాగానే అదుపు తప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సతీశ్, స్వప్న, మనోహర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మనోహర్ చికిత్స పొందుతూ ఆదేరోజు మృతి చెందగా, సతీశ్, స్వప్న కోమాలోకి వెళ్లారు. దీంతో మనోహర్ చెల్లెలు మాధురి రెండు రోజులపాటు అన్న మృతదేహాన్ని ఫ్రీజర్‌లో పెట్టి మనోహర్‌కు అంత్యక్రియలు చేయకుండా ఉంచింది. సతీశ్, స్వప్న ఇద్దరూ సోమవారం కూడా కోమాలోనే ఉండటంతో బంధువులు, గ్రామస్తులతో కలిసి సోమవారం వారి స్వగ్రామంలో మనోహర్‌కు అంత్యక్రియలు పూర్తి చేసింది. ఈ సంఘటన కంటతడి పెట్టించింది.

# 'అక్కడ మన పిల్లలకు స్నానం చేయించగలమా?'

- అధికారులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం

**టి మీడియా ,మే 26, రాజమహేంద్రవరం :**
గోదావరి నదిలో కాలుష్యాన్ని తగ్గించడమే లక్ష్యంగా టాస్క్?ఫోర్స్ ఏర్పాటు చేసినట్లు ప్రకటించిన ఉప ముఖ్యమంత్రి పవన్?కల్యాణ్? నేరుగా రంగంలోకి దిగారు. రెండో రోజు పర్యటనలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని ఆంధ్ర పేపర్ మిల్స్ కాలుష్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఉదయాన్నే వెంకట నగరం ప్రాంతం నుంచి గోదావరి మధ్యన ఉన్న లాగూన్స్ (మడుగులు) వరకు బోటులో వెళ్లి తనిఖీ చేశారు. పేపర్ మిల్స్ యాజమాన్యం తూర్పులంకలోని ప్రత్యేక మడుగుల్లో కాలుష్యకారక నీటిని విడిచిపెడుతున్న వైనాన్ని పరిశీలించారు. ఏ మేరకు శుద్ధి చేసి అక్కడ విడిచి పెడతారు? ఆ ప్రాంత జలాల్లో ఉన్న కాలుష్యం ఎంత అన్న విషయాలను ప్రత్యక్షంగా వెళ్లి తెలుసుకున్నారు. మట్టి, నీటి నమూనాలను సేకరించి అక్కడే మొబైల్ కిట్స్ ద్వారా పరీక్షలకు జరిపించారు. కాలుష్యకారకాలు ఉన్నట్లు గుర్తించి, నిబంధనలను పాటించనందున వెంటనే పరిశ్రమకు నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మడుగుల్లో గుర్రపు డెక్క పేరుకుపోయిన తీరుపై పీసీబీ అధికారులను పవన్



ప్రశ్నించారు. పరిశ్రమలకు రాయితీలపై భూములు ఇచ్చి ప్రోత్సహిస్తుంటే కనీసం పర్యావరణ స్పృహ కూడా లేకపోతే ఎలా అంటూ నిలదీశారు. ఇంత కాలుష్యం విడుదల చేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్క్ ఎందుకు నోటీసులు ఇవ్వలేదని కాలుష్య నియంత్రణ మండలి అధికారులపై పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఆ పరిశ్రమ చెల్లించాల్సిన రూ.13 కోట్ల బకాయిలు ఎందుకు వసూలు చేయలేకపోతున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని ప్రశ్నించారు.

**అధికారులపై పవన్ కల్యాణ్ అసహనం**
అధికారులు బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించకపోతే ప్రజలకు మేం సమాధానం చెప్పుకోవాలంటూ అధికారులపై పవన్ కల్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటి నీటినీ నదిలోకి వదిలి అక్కడ మన పిల్లల్ని స్నానం చేయించే సాహసం చేయగలమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల కాలుష్యం విషయంలో కాలుష్య నియంత్రణ నిబంధనలు అందరూ పాటించాల్సిందేనని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పరిశ్రమలు వాటిని పాటించేలా అధికారులు పని చేయాలని, క్షేత్రస్థాయిలో మీకు ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని ముఖ్యమంత్రితో, కేబినెట్?లో మాట్లాడి పరిష్కరిస్తానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

**గోదావరిలో కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలు**
గోదావరిలో కాలుష్య నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై పవన్‌కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. సాస్కి నిధులతో చేపట్టిన రోడ్ల పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్రం నుంచి ఏ ప్రాజెక్టులకు నిధులు తీసుకురావచ్చో ప్రతిపాదనలు అడిగారు. రాజమహేంద్రవరం సమీపంలో దోబీఘాట్ కోసం మాడ్యులార్ ట్రీట్‌మెంట్‌ను నిర్మించాలని ఆదేశించారు. కాలుష్య నివారణ చర్యల కోసం రూ.100 కోట్లు పీసీబీకి ఇవ్వాలని పవన్ కోరారు. రూ.100 కోట్లతో గోదావరిలో కాలుష్య నివారణకు ప్రత్యేక చర్యలకు ఆదేశించారు. రాజమహేంద్రవరం సమీపంలోని కాతేరును వీఐపీ ఘాట్‌గా సిద్ధం చేయాలన్నారు. మునికూడలిని మోడల్ పుష్కరఘాట్‌గా సిద్ధం చేయాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ నిధులతో జూన్ 25లోపు మోడల్ ఘాట్ సిద్ధం చేయాలన్నారు. ప్లాస్టిక్ స్థానంలో బయోడీగ్రేడబుల్ వస్తువులు వినియోగించాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశించారు.



# నల్లగొండలో కార్డెన్ సెర్చ్

- 46 మంది అనుమానితుల గుర్తింపు

**టి మీడియా ,మే 26, నల్లగొండ :**
నల్లగొండ పట్టణంలో మంగళవారం ఉదయం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు పోలీసులు 10 బృందాలుగా విడిపోయి సతీశ్‌నగర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ఏడుగురు సీఐలు, 18 మంది ఎస్సైలు, నార్కోటిక్డాగ్స్క్వాడ్‌తో కలిపిసుమారు 200పోలీస్‌అధికారులు పాల్గొన్నారు. పట్టణంలోని పలు కాలనీలు, అనుమానిత ప్రాంతాలు, లాడ్జీలు, అద్దె గదులు, రైల్వే స్టేషన్, బస్టాండ్, ప్రధాన కూడళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పట్టణంలో సుమారు 360 ఇండ్లలో తనిఖీలు నిర్వహించగా, 46 మంది అనుమానితులను గుర్తించి వారి వివరాలు సేకరించి పరిశీలిస్తున్నారు. అదేవిధంగా ఇతర రాష్ట్రాలకు చెందిన 18 మంది వ్యక్తులను గుర్తించారు. వీరిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన 10 మంది, బీహార్‌కు చెందిన 4 మంది, హర్యానాకు చెందిన ఇద్దరు, తమిళనాడుకు చెందిన ఒకరు, అస్సాం రాష్ట్రానికి చెందిన ఒకరు ఉన్నారు. తనిఖీలలో భాగంగా ఇద్దరు రౌడీషీటర్లు, ఐదుగురు ట్రబుల్ మాంగర్స్‌ను గుర్తించి వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. అలాగే ఆరుగురికి గంజా టెస్ట్ లు నిర్వహించగా వీరిలో ఇద్దరిని గంజా సేవించినట్లు గుర్తించడం జరిగింది. అలాగే అక్రమంగా నిల్వ ఉంచిన 16 గుట్కా బ్యాగులను స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు, రిజిస్ట్రేషన్ సక్రమంగా లేని 54 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు (త్రిచక్ర వాహనాలు) స్వాధీనం చేసుకొని సంబంధిత కేసులు నమోదు చేస్తున్నారు. అదనంగా 4 సెల్ ఫోన్లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ వెల్లడించారు.

# ధాన్యపు బస్తాలకు నిప్పంటించి రైతుల ఆందోళన

**టి మీడియా ,మే 26, యాదాద్రి భువనగిరి :**



యాదాద్రి భువనగిరి జిల్లా బొందుగుల గ్రామంలో రైతులు తీవ్ర ఆందోళనకు దిగారు. కొనుగోలు కేంద్రాల్లో రోజుల తరబడి ధాన్యం నిల్వ ఉండడంతో పాటు అధికారులు, మిల్లర్ల నిర్లక్ష్య ధోరణికి నిరసనగా ధాన్యపు బస్తాలకు నిప్పంటించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..కొనుగోలు ప్రక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోందని, వర్షాలు పడే అవకాశం ఉండటంతో ధాన్యం తడిసి భారీ నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే కోతలు పూర్తయి ధాన్యం కేంద్రాలకు తరలించినప్పటికి తూకం, లిఫ్టింగ్ పనులు ఆలస్యమవుతున్నాయని ఆరోపించారు. ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు నిరసన చేపట్టారు. ఘటనాస్థలికి చేరుకున్న అధికారులు రైతులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఎంజీబీఎస్‌లో అగ్నిప్రమాదం..

- గద్వాల డిపో బస్సులో చెలరేగిన మంటలు

**టి మీడియా ,మే 26, హైదరాబాద్ బ్యూరో :**



హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్‌లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గద్వాల డిపోనకు చెందిన ఆర్టీసీ బస్సులో మంగళవారం ఉదయం అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మహబూబ్‌నగర్, గద్వాల వైపు వెళ్లే బస్సులు ఆగే ప్రాంతంలోని ఆర్టీసీ బస్సులో మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. భయంతో బస్సు దిగి ప్రయాణికులు పరుగులు తీశారు. అనంతరం ప్రయాణికులు బస్సు దిగి మంటలార్పే ప్రయత్నం చేశారు. అక్కడే ఉన్న ఆర్టీసీ సిబ్బంది మంటలు వ్యాపించకుండా నీళ్లతో ఆర్పివేశారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయ్యింది.

# ఎస్వీ యూనివర్శిటీలో చిరుతల సంచారం

- రెండింటిని బంధించిన అధికారులు

**టి మీడియా ,మే 26, తిరుపతి:**
శేషాచలం అడవుల్లో ఉండాల్సిన చిరుతలు తిరుపతిలోని ఎస్వీయూ, ఎస్వీ పశువైద్య వర్సిటీ, వ్యవసాయ కళాశాలల పరిధిలో స్వేచ్ఛగా తిరుగుతూ కలవరపెడుతున్నాయి. వర్సిటీ ప్రాంగణంలోకి హఠాత్తుగా చిరుత ప్రవేశించడంతో సిబ్బంది తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు పెద్ద ఎత్తున రెస్క్యూ ఆపరేషన్ చేపట్టి ఆ చిరుతను బంధించారు.

సోమవారం ఉదయం క్లినికల్ డిపార్ట్‌మెంట్ భవనంలో ఈ ఘటన జరిగింది. సాధారణంగా ఈ భవనం తలుపులన్నీ ఎప్పుడూ మూసి ఉంచుతారు. రోజువారీ పనుల కోసం ఓ అటెండెంట్ లోపలికి వెళ్లి తలుపులు తీయగా ఎదురుగా చిరుతపులి కనిపించింది. దాన్ని చూసి ఒక్కసారిగా షాక్‌కు గురైన ఉద్యోగి భయంతో గట్టిగా కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. చుట్టుపక్కల ఉన్న ఇతరులను అప్రమత్తం చేశాడు. అక్కడికి సిబ్బంది అంతా గుమిగూడటంతో చిరుత వారిపైకి దూకడానికి ప్రయత్నించింది. దీంతో క్యాంపస్‌లో కాసేపు గందరగోళం నెలకొంది. భయాందోళనల మధ్య ఆ జంతువు భవనం లోపలికి పరుగెత్తి చివరకు అక్కడ ఉన్న ఒక గదిలోకి దూరింది. చిరుత లోపల దాక్కోవడంతో దాన్ని బంధించడం అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. సమాచారం అందిన



వెంటనే అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. చిరుత బయటకు రాకుండా భవనానికి అన్ని వైపులా దారులు మూసివేశారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ప్రత్యేకంగా శిక్షణ పొందిన 'హనుమాన్ రెస్క్యూ టీమ్' రంగంలోకి దిగింది. బోన్లు, వలలు, మత్తుమందు తుపాకులతో వారు వర్సిటీకి చేరుకున్నారు.

**వైద్యుల పర్యవేక్షణలో ఎస్వీ జూపార్కుకు తరలింపు**
సుమారు 3 గంటల పాటు ఈ రెస్క్యూ ఆపరేషన్ సాగింది. భవనం లోపల చిరుత ఒక చోటు నుంచి మరో చోటుకు పదే పదే తిరుగుతూ ఉండటంతో దాన్ని పట్టుకోవడం కష్టంగా మారిందని అధికారులు చెప్పారు. చివరకు మత్తుమందు ఇచ్చి, ఎవరికీ ఎలాంటి గాయాలు కాకుండా చిరుతను బంధించారు. ఆ చిరుత వయసు ఏడాది పైనే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం చిరుత పరిస్థితి నిలకడగానే ఉందని అటవీశాఖ అధికారులు తెలిపారు. వైద్యుల పర్యవేక్షణలో ఆ చిరుతను ఎస్వీ జూపార్కుకు తరలించారు. కొన్ని రోజుల పాటు దాని ఆరోగ్యాన్ని పరీక్షించిన తర్వాత, తిరిగి శేషాచలం అడవుల్లోకి వదిలిపెట్టాలని అధికారులు భావిస్తున్నారు. క్లినికల్ డిపార్ట్‌మెంట్ భవనం వెనుక ఉన్న చెట్టు ఎక్కి చిరుత లోపలికి ప్రవేశించి ఉంటుందని వర్సిటీ అధికారులు అనుమానిస్తున్నారు. తిరుపతి అటవీ సరిహద్దు ప్రాంతాల్లో ఇటీవల వన్యప్రాణుల సంచారం పెరగడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది.

**వర్సిటీలో మొత్తం 3 చిరుతలు**
వర్సిటీ ఆవరణలో ఐదారేళ్లుగా చిరుతల సంచారం వణికిస్తోంది. ఇప్పటివరకు 20కి పైగా శునకాలను అవి మాయం చేసినట్లు తరచూ వాటి కోసం లోపలకు వస్తున్నట్లు అటవీ అధికారులు చెప్తున్నారు. విశాలమైన ఆవరణలో ముళ్లపొదలు ఉండటం వాటికి కలిసివస్తోంది. శేషాచలం అడవి నుంచి పక్కనే ఉన్న జూపార్కు రోడ్డును దాటుకుని లోపలకు ప్రవేశిస్తున్నాయి. వర్సిటీ పాలకులు అటవీ అధికారులను సంప్రదించి సమస్యను వివరించగా సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. వర్సిటీలో మొత్తం 3 చిరుతలు తిరుగుతున్నట్లు గుర్తించారు. గతంలో పరిపాలనా భవనం వెనుకవైపు ఉన్న బాలికల వసతిగృహం సమీపంలో బోను ఏర్పాటు చేయగా ఒకటి చిక్కింది. తాజాగా సోమవారం మరో చిరుతను బంధించారు. ఇంకో చిరుత మిగిలి ఉండటంతో విద్యార్థులు, ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు.

# సరళ సాగర్, కురుమూర్తి రాయ, నెల్విడి లిఫ్టులకు నిధులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**టీ మీడియా, మే 26 ,ఆత్మకూరు:**



మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని ప్రధాన ఎత్తిపోతల పథకాలైన సరళ సాగర్, కురుమూర్తి రాయ, నెల్విడి లిఫ్టులు కాలక్రమేన శిథిలావస్థకు చేరాయి, గత ప్రభుత్వాన్ని ఆయకట్టు రైతులు ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన ఇట్టి లిఫ్టులను పట్టించుకోలేదు .తద్వారా పంటల సీజన్ లో లిఫ్టుల ద్వారా పంట పొలాలకు నీళ్లు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన తొలినాళ్లలో జియంఆర్ ఎత్తిపోతల పథకాలను స్వయంగా పరిశీలించి, దానికి సంబంధించిన ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం అందజేశారు. ఈ ప్రతిపాదనలపై స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం నేడు సరళ సాగర్ లిఫ్ట్ పునరుద్ధరణకు 1 కోటి 94 లక్షల 20 వేలు. కురుమూర్తి రాయ లిఫ్ట్ పునరుద్ధరణకు 1 కోటి 45 లక్షల 20 వేలు. నెల్విడి లిఫ్ట్ పునరుద్ధరణకు 92 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ లిఫ్టుల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు, అదేవిధంగా త్వరలోనే లిఫ్టుల పునరుద్ధరణ మొదలుపెట్టేలా చర్యలు తీసుకుంటామని రాబోయే వర్షాకాలం నాటికి లిఫ్టుల మరమ్మత్తులు పూర్తిచేసి ఆయకట్టు రైతాంగానికి నీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు.

# త్రాగునీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

**టీ మీడియా, మే 26, వనపర్తి బ్యూరో :**



చీకరు చెట్టు తాండ గ్రామపంచాయతీ పరిధిలో పాత బోరు కాలిపోవడంతో గ్రామ ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు వెంటనే స్పందించిన సర్పంచ్ లలిత కిషన్ నాయక్ ఆధ్వర్యంలో కొత్త బోరు ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు తీసుకొని కొత్త బోరు వేయించామని సర్పంచ్ లలిత కిషన్ నాయక్ తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుజ్జమ్మ , మాజీ ఉపసర్పంచ్ రమేష్ నాయక్, వార్డ్ మెంబర్ మన్యా నాయక్ , వార్డ్ మెంబర్ ఖందర్ నాయక్, మాజీ వార్డ్ మెంబర్ శంకర్ నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయానికి విరాళం అందించిన బిజెపి నాయకులు

**టీ మీడియా ,మే 26 ,ఆత్మకూరు:**
వనపర్తి జిల్లా అమరచింత శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం ఇచ్చిన రాష్ట్ర బిజెపి నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి . గతంలో అమరచింత లో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయ పుర నిర్మాణం కోసం అమరచింత ప్రజలు భక్తులు దేవాలయ కమిటీ వినతి మేరకు, అదేవిధంగా ప్రస్తుతం మధ్యంతరంగా ఆగిపోయిన పనులను పున ప్రారంభించాలని తనవంతుగా ఒక లక్ష రూపాయలను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నరాల నారాయణ, అధ్యక్షురాలు లావణ్య,మాజీ ఉపసర్పంచ్ పోతు నారాయణ, తిరుమలి రఘు, వాసవినరసింహులు గౌడ్, కౌన్సిలర్లు విద విష్ణు, పారుపల్లి ఉషన్న, మండల ఉపాధ్యక్షులు భీమ్ సేన్ రామకృష్ణారెడ్డి,బీజేవైఎం నాయకులు సందీప్ హరికృష్ణ,మనోహర్ గౌడ్ పాల్గొనడం జరిగింది.

# నాటక ప్రదర్శన ను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్ పర్సన్

**టీ మీడియా, మే 26 ,పెబ్బేరు:**



పెబ్బేరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక శాఖ వారి సౌజన్యముతో పెబ్బేరు సరస్వతి కళాసమితి అధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే 45సంవత్సరాల వార్షికోత్సవంలో భాగంగా జరిగిన మొదటి రోజు నాటక ప్రదర్శనలు జరిగాయి .ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ సుమిత్ర ఎల్లారెడ్డి మాట్లాడుతూ మన ప్రాచీన కళారూపాలను ముఖ్యంగా నాటక కళలను పరిరక్షించుకోవడం మనందరి బాధ్యత అని తెలంగాణ ప్రభుత్వం మన కళాకారులను నాటక రంగాన్ని ప్రోత్సహించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంది అని తెలియజేసారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, నాయకులు కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఎల్ ఐ సి నుంచి మరో రెండు "కొత్త పాలసీలు"

भारतीय आयुर्विमा महामंडळ
भारतीय जीवन बीमा निगम
LIFE INSURANCE CORPORATION OF INDIA

## • ఒకే ప్లాన్‌తో భార్యభర్తలిద్దరికీ బెనిఫిట్స్!

**టి మీడియా ,మే 26, ఢిల్లీ బ్యూరో :**

దేశంలో ఉన్న అనేక బీమా సంస్థలు తన కస్టమర్ల కోసం వివిధ రకాల పాలసీలను ప్రవేశపెడుతుంటాయి. అందులో భాగంగానే ప్రముఖ బీమా రంగ సంస్థ లైఫ్? ఇన్సూరెన్స్? కార్పొరేషన్ ఆఫ్ ఇండియా? కూడా సామాన్యులను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కొత్త కొత్త పథకాలను తీసుకొస్తుంది. జనాలు కూడా కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉన్న ఈ సంస్థ పాలసీలు కొనుగోలు చేయడానికి ఎక్కువ ఇంట్రెస్ట్ చూపిస్తుంటారు. ప్రజల నమ్మకాన్ని చూరగొన్న ప్రభుత్వ రంగ జీవిత బీమా సంస్థ తాజాగా మరో రెండు కొత్త పాలసీలను తీసుకొచ్చింది. భార్యాభర్తలిద్దరికీ బీమా అందించేలా వీటిని అందుబాటులోకి తెచ్చింది. ఇంతకీ, ఎల్?ఐసీ తీసుకొచ్చిన ఆ జాయింట్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్ ఏంటి? ప్రీమియం ఎంత చెల్లించాలి? ఎలాంటి ప్రయోజనాలు లభిస్తాయి? వంటి పూర్తి వివరాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఒకప్పుడు ఇంట్లో పురుషులకు మాత్రమే బీమా పాలసీ తీసుకునేవారు. అయితే, ప్రస్తుతం చాలా ఫ్యామిలీల్లో మహిళలూ కుటుంబ బాధ్యతలు చూసుకుంటున్నారు. అలాంటి సందర్భాల్లో కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ భార్యాభర్తలిద్దరూ కలిపి ఒకే పాలసీ తీసుకోవాలని అనుకునే వారి కోసం రెండు సరికొత్త జాయింట్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్స్?ను డిజైన్ చేసింది జీవిత బీమా సంస్థ ఎల్?ఐసీ. అవే, "న్యూ జీవన్ సాథీ సింగిల్ ప్రీమియం", "న్యూ జీవన్ సాథీ లిమిటెడ్ ప్రీమియం". బీమా ం పొదుపు మిళితంగా ఎల్?ఐసీ ఆవిష్కరించిన ఈ పాలసీలు జూన్ 1 నుంచి కొనుగోలుకు అందుబాటులోకి రానున్నాయి. ఈ పాలసీలు తీసుకున్నవారికి బీమా హామీతో పాటు కట్టిన డబ్బుకు గ్యారెంటీడ్ అడిషన్ కింద కొంత మొత్తం అదనంగా చెల్లిస్తారు. అలాగే, వీటిల్లో మెచ్యూరిటీ బెన్‌ఫిట్ కూడా పొందవచ్చు.

**1.న్యూ జీవన్ సాథీ సింగిల్ ప్రీమియం పాలసీ**

ఎల్?ఐసీ న్యూ జీవన్?సాథీ సింగిల్ ప్రీమియం పాలసీ నాన్?-పార్టిసిపేట్ నాన్? మార్కెట్ లింక్డ్?ప్లాన్. ఈ ప్లాన్ ముఖ్య ఉద్దేశం వచ్చేసి భార్యాభర్తలకు వ్యక్తిగత జీవిత బీమాతో పాటు పొదుపు అందించడమే. ఇది తీసుకున్నవారు ఒకేసారి ప్రీమియం మొత్తం కట్టాల్సి ఉంటుంది. పాలసీ టర్మ్?లో ప్రతి రూ.1000కు గానూ 70 రూపాయలు చొప్పున గ్యారెంటీ అడిషన్ కింద చెల్లిస్తారు. మెచ్యూరిటీ లేదా డెత్ బెనిఫిట్ మొత్తాలను ఇన్‌స్టాల్‌మెంట్ రూపంలో తీసుకునే సౌకర్యం కూడా ఉంటుంది. ఎల్ఐసీ పాలసీహోల్డర్లకు రిబేట్ లభిస్తుంది.

**రుణ సదుపాయం**

ఈ పాలసీ తీసుకున్నవారికి రుణ సదుపాయం పొందే అవకాశం ఉంది. ఇక ఈ ప్లాన్ తీసుకోవడానికి కనీస వయసు వచ్చేసి 18 సంవత్సరాలు దాటి ఉండాలి. బేసిక్ సమ్ అష్యుర్డ్ రూ.3 లక్షలుగా నిర్ణయించారు. గరిష్ఠ మొత్తంపై ఎలాంటి పరిమితి లేదు. ఈ పాలసీలో ఆప్షన్-1 కింద ప్రీమియం మొత్తానికి 1.25 రెట్లు లేదా బేసిక్ సమ్ అష్యుర్డ్, ఆప్షన్-2 కింద సింగిల్ ప్రీమియంపై 10 రెట్లు బీమా హామీ లభిస్తుంది. ఇక పాలసీ టర్మ్ విషయానికొస్తే.. ఆప్షన్ ×- 10, 15, 20, 25 ఏళ్లు; ఆప్షన్ ××- 10, 15 సంవత్సరాలుగా ఉంది. భార్యాభర్తల్లో ఒకరికి రిస్క్ జరిగితే సమ్ అష్యుర్డ్ చెల్లిస్తారు. రెండో వ్యక్తి కూడా మరణిస్తే నామినీకి ఆ మొత్తం కంపెనీ పే చేస్తుంది.

ఉదాహరణకు : ఒక 40 సంవత్సరాల భర్త (ప్రైమరీ) తన 37 సంవత్సరాల భార్య (సెకండరీ)తో కలిసి ఆప్షన్ × ఎంచుకుని, పాలసీ గడువు 20 ఏళ్లు, బేసిక్ సమ్ అష్యుర్డ్ రూ.10 లక్షలతో పాలసీ తీసుకున్నారనుకుందాం. అప్పుడు సింగిల్ ప్రీమియం కింద సుమారు రూ.8 లక్షలు కట్టాల్సి ఉంటుంది. ఉదాహరణకు భర్తకు ప్రమాదం జరిగితే ఆప్షన్ 1 ప్రకారం రూ.10 లక్షలు సర్వైవింగ్ భార్యకి పే చేస్తారు. పాలసీ మున్ముందు కూడా కంటిన్యూ అవుతుంది.ఒకవేళ భార్యకు కూడా రిస్క్ జరిగితే సమ్ అష్యుర్డ్ం అప్పటి వరకు యాడ్ అయిన గ్యారెంటీడ్ అడిషన్ కలిపి నామినీకి ఆ మొత్తాన్ని చెల్లిస్తారు. అలాకాకుండా 20 సంవత్సరాలకు ఇద్దరికీ ఎలాంటి రిస్కూ జరగకపోతే బేసిక్ సమ్ అష్యుర్డ్, గ్యారెంటీ అడిషన్ కలిపి మొత్తం రూ.24 లక్షలు పే చేస్తారు. అంతేకాదు, మధ్యలో ఎప్పుడైనా లోన్ కూడా తీసుకోవచ్చు. యాక్సిడెంటల్, క్రిటికల్ ఇల్‌నెస్ వంటి రైడర్లు కూడా యాడ్ చేసుకోవచ్చు.

రా×జ "బీమా లక్ష్మి" పాలసీ? - మహిళలకు ప్రత్యేకం - తక్కువ పొదుపుతో ఎక్కువ లాభం!

2. న్యూ జీవన్ సాథీ లిమిటెడ్ ప్రీమియం

ఎల్?ఐసీ తీసుకొస్తున్న ఈ పాలసీ కూడా నాన్-పార్టిసిపేట్, నాన్-లింక్డ్ ప్లాన్. ఇందులో 5, 10, 15 ఏళ్ల పాటు ప్రీమియం కట్టాలి. ప్రీమియం చెల్లించే కాలవ్యవధిలో మొదటి పర్సన్?కు ఏదైనా రిస్క్ జరిగితే.. మిగిలిన ప్రీమియంలు కట్టాల్సిన పని లేదు. పాలసీ కంటిన్యూ అవుతుంది. పాలసీ ఫోర్స్‌లో ఉన్నంత వరకు ప్రతి రూ.1000కు రూ.70 చొప్పున గ్యారెంటీ అడిషన్ అందుతుంది. డెత్ బెనిఫిట్ ప్రయోజనాలు వచ్చేసి ఆప్షన్ × కింద బేసిక్ సమ్ అష్యుర్డ్ లేదా చెల్లించిన ప్రీమియం మొత్తం, ఆప్షన్ ×× కింద వార్షిక ప్రీమియానికి 10.5 రెట్లు లేదా బేసిక్ సమ్ అష్యుర్డ్ లభిస్తుంది. పాలసీ టర్మ్ వచ్చేసి 10, 15, 20, 25 ఏళ్లుగా ఉంది. ఇక కనీస బీమా హామీ మొత్తం వచ్చేసి రూ.3 లక్షలు ఉండగా, గరిష్ఠ మొత్తంపై ఎలాంటి పరిమితి లేదు.

ఉదాహరణకు : ఒక 40 ఏళ్ల భర్త, తన 37 ఏళ్ల భార్యతో కలిసి ఆప్షన్-×ని ఎంచుకుని, పాలసీ టర్మ్ 20 ఏళ్లు, ప్రీమియం కట్టే కాలవ్యవధి 10 ఏళ్లు సెలెక్ట్ చేసుకున్నారనుకుందాం. బేసిక్ సమ్ అష్యుర్డ్ రూ.10 లక్షలు తీసుకుంటే వార్షిక ప్రీమియం కింద సంవత్సరానికి రూ.1.30 లక్షలు కట్టాలి. ఒకవేళ 10 ఏళ్లలోపు భర్తకు ఏమైనా రిస్క్ జరిగితే ఆప్షన్ × కింద డెత్ బెనిఫిట్‌ను భార్యకు అందిస్తారు. మిగిలిన ప్రీమియాలు మాఫీ అవుతాయి. పాలసీ కంటిన్యూ అవుతుంది. రెండో పర్సన్?కు?(భార్య) కూడా ప్రమాదం జరిగితే సమ్ అష్యుర్డ్ం గ్యారెంటీడ్ అడిషన్లు నామినీకి అందుతాయి. ఒకవేళ 20 ఏళ్లు పాలసీదారులకు ఎలాంటి రిస్కూ జరగకపోతే మెచ్యూరిటీ కింద సమ్ అష్యుర్డ్ రూ.10 లక్షలు, గ్యారెంటీ అడిషన్ రూ.18 లక్షలు కలిపి రూ.28 లక్షలు పొందుతారు. పాలసీ యాక్టివ్?గా ఉన్న టైమ్?లో లోన్ సౌకర్యం ఉంటుంది. యాక్సిడెంటల్, క్రిటికల్ ఇల్‌నెస్, టర్మ్ అష్యురెన్స్ రైడర్స్ యాడ్ చేసుకోవచ్చు.

## గ్రామ దేవతల ను దర్శించుకున్న స్పోర్ట్స్ చైర్మన్

**టీ మీడియా, మే 26, పెబ్బేరు :**



పెబ్బేరు మండలంలోని వై శాఖపూర్ గ్రామంలో ఊరి పొలిమేర దేవతలు ఐన గ్రామ దేవతల పండగ ఐన పెద్ద ద్యావర పండుగ సందర్భముగా గ్రామ ప్రజలు కాంగ్రెస్ నేతల ఆహ్వానం మేరకు పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న స్పోర్ట్స్ చైర్మన్ డిసిసి ప్రెసిడెంట్ కొత్త కాపు శివసేన రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె ఎన్ నికిత కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోవింద్ నాయుడు మాజీ డైరెక్టర్ టి రాములు రంజిత్ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## పుట్టినరోజు వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

**టీ మీడియా, మే 26 ,పెబ్బేరు :**

పెబ్బేర్ పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ ఏఈ చంద్రశేఖర్ కుమార్తె జన్మదిన వేడుకలో భాగంగా ఏ ఈ పిలుపు మేరకు పాల్గొన్న పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్. పుట్టిన రోజు జరుపుకుంటున్న చిన్నారిని అక్షింతలు వేసి నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో భాను ప్రకాష్ రెడ్డి ఐదవ వార్డ్ కౌన్సిలర్ భాగ్యలక్ష్మి శివ వినయ్ కుమార్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది.




## మా రోజు వీరన్నకు నివాళులర్పించిన టి.జె.ఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష

**టీ మీడియా, మే 26, వనపర్తి బ్యూరో :**

బహుజన సామాజిక విప్లవకారుడు, అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు అమరవీరుడు మా రోజు వీరన్న వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మధ్యాహ్నం 11:00 గంటలకు జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎం.ఏ. ఖాదర్ పాష ముఖ్య అతిథిగా హాజరై, మా రోజు వీరన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టి.జె.ఎస్ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష మాట్లాడుతూ సమాజంలో సమానత్వం కోసం, పీడిత ప్రజల చైతన్యం కోసం మా రోజు వీరన్న చేసిన పోరాటాలు, ఆయన త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమని కొనియాడారు. బహుజనుల రాజ్యాధికారం కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. వీరన్న ఆశయ సాధన కోసం తెలంగాణ జన సమితి నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.?ఈ నివాళి కార్యక్రమంలో రాజారాం ప్రకాష్ , మహనీయుల రాష్ట్ర అధ్యక్షులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ గుడిపల్లి రవి గారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు, సామాజిక శ్రేయోభిలాషులు, టి.జె.ఎస్ కార్యకర్తలు , స్థానిక యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పెట్రో' బాదుడు - దుర్భరంగా మారిన గిగ్‌వర్కర్ల జీవితాలు

**టి మీడియా ,మే 26, హైదరాబాద్ బ్యూరో :**

మహానగరం హైదరాబాద్?లో చక్రాలపై సాగే సామాన్యుడి బతుకు బండి మరింత భారంగా మారింది. అంతర్జాతీయ మార్కెట్ సాకుతో చమురు సంస్థలు మళ్లీ ధరలను పెంచాయి. తాజాగా సోమవారం ఏకంగా రూ.3 మేర పెంచడంతో హైదరాబాద్?లో లీటరు పెట్రోల్ ధర రూ.115 మార్కును చేరింది. ఈ పెంపు గిగ్ కార్మికులు (ఆటో, క్యాబ్,ఈ-కామర్స్ డెలివరీ బాయ్స్, బైక్ టాక్సీ డ్రైవర్లు, ఫుడ్) గుండెల్లో రైళ్లను పరుగెత్తిస్తోంది. ఒకవైపు పెట్రో మంట మరోవైపు ఆన్‌లైన్ అగ్రిగేట్ సంస్థల అడ్డగోలు కమీషన్ల దందా నడుస్తోంది. వీరి మధ్య ఈ యాప్ కార్మికులు చీమల్లా నలిగిపోతున్నారు. ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు వీధుల్లో తిరిగినా కొంత మొత్తమే మిగులుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కార్మికుడిపైనే భారం**

చమురు ధరలు పెరిగిన ప్రతిసారీ యాప్ ఆధారిత సంస్థలు టెక్నాలజీని అడ్డం పెట్టుకుని వినియోగదారులపై అదనపు ఛార్జీలు, ఫ్యూయల్ సర్‌ఛార్జిల భారాన్ని తక్షణమే విధిస్తున్నాయి. కానీ, బైక్‌లు, ఆటోలు నడిపే కార్మికులకు మాత్రం ఆ పెంచిన మొత్తంలో వాటాను ఏ మాత్రం బదిలీ చేయడం లేదు. కస్టమర్ల నుంచి వసూలు చేసే మొత్తంలో దాదాపు 25 నుంచి 30 శాతం వరకు కంపెనీలే కమీషన్ రూపంలో దండుకుంటున్నాయి. చమురు ధరలు పెరిగినా డ్రైవర్లకు ఇచ్చే కనీస ధర మాత్రం ఐదేళ్ల క్రితం నాటిదే. పెరిగిన భారాన్ని కార్మికుడిపైనే నెట్టేస్తూ కార్పొరేట్ సంస్థలు మాత్రం లాభపడుతున్నాయి.

**పరిస్థితి తలకిందులు**



గతంలో రోజుకు 10 గంటలు కష్టపడితే పెట్రోల్ ఖర్చులు పోను రూ.700 నుంచి 800 వరకు డబ్బులు మిగిలేవని గిగ్ కార్మికులు చెబుతున్నారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా తలకిందులైంది. పెట్రోల్ ధర రూ.115 కావడంతో రోజువారీ సంపాదనలో సగానికిపైగా పెట్రోల్?కే సరిపోతుంది. మిగిలిన కొద్దిపాటి మొత్తంతో ఇంటి అద్దెలు, బైక్ ఈఎంఐలు, నిత్యావసరాలను కొనుక్కుని కుటుంబాలను పోషించడం గిగ్ కార్మికులకు ప్రస్తుతం అసాధ్యంగా మారింది. ఐటీ రంగంలో విప్లవంగా చెప్పుకొనే గిగ్ ఎకానమీ వెనుక ఉన్న లక్షలాది మంది కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకునే వారే కరవయ్యారు. అగ్రిగేటర్ల దోపిడీని అరికట్టేందుకు, కనీస కిలోమీటర్ ధరను నిర్ణయించేందుకు రవాణా శాఖ వద్ద ఇప్పటికీ నిర్దిష్టమైన నిబంధనలు లేకపోవడం వీరికి పెను శాపంగా మారింది.

**అదనంగా రూ. 2.55 కోట్లు**

గ్రేటర్ హైదరాబాద్?లో ప్రజలపై చమురు సంస్థలు నాలుగోసారి పెట్రోలు, డీజిల్ ధరలను పెంచాయి. తాజా పెంపుతో లీటర్ పెట్రోల్ ధర రూ.115.69, డీజిల్ ధర 103.82 తాకాయి. పెట్రోలు, డీజిల్ ధరలు లీటరుకు ఏకంగా రూ.2.88 వడ్డించాయి. రెండు రోజుల క్రితం లీటరు 99 పైసలు పెరగ్గా తాజాగా రూ.2.88 పెరగడం ఇప్పుడు తీవ్రమైన ఆందోళన కలిగిస్తోంది. పెంచిన ధరలు సోమవారం ఉదయం 6 గంటల నుంచే అమల్లోకి రావడంతో ఉదయం పెట్రోలు బంకులకు వెళ్లిన వారు షాక్? అయ్యారు.పదిరోజుల వ్యవధిలో ఏకంగా లీటర్ పెట్రోల్‌పై రూ.7.13, డీజిల్‌పై రూ.8.06 పెరిగడం ఇప్పుడు చాలా పెద్ద విషయం. అనూహ్యంగా పెట్రోలు, డీజిల్ రేట్లు పెరుగుతుండటంతో వాహనదారులకు దిక్కుతోచని పరిస్థితులు ఉన్నాయి. ఈనెల 15వ తేదీ వరకు పెట్రోలు రూ.107.46పై ఉండగా ప్రస్తుతం రూ.115.62కు, డీజిల్ రూ.95.70 నుంచి రూ.103.76కు ధరలు పెరిగింది. గ్రేటర్‌లో పెట్రోలు రోజుకు 35 లక్షల లీటర్లు, డీజిలు 50 లక్షల లీటర్ల విక్రయాలు జరుగుతున్నాయి. ఈ లెక్కన ప్రజలపై రోజుకు రూ.2.55 కోట్ల అదనపు భారం పడనుంది.

**4 లక్షల మంది**

బైక్ టాక్సీ, ఆటోడ్రైవర్లు, ఫుడ్, క్విక్ కామర్స్, డెలివరీ బాయ్స్ ఇలా గిగ్? వర్కర్లు అంతా కలిపి హైదరాబాద్? వ్యాప్తంగా 4 లక్షల మంది ఉంటారని అంచనా. ఒక్కో గిగ్ కార్మికుడు రోజుకు సుమారు 3 లీటర్ల పెట్రోల్ వాడతారు. అందుకు రూ.345 వ్యయం అవుతుంది. ప్రతిరోజూ గిగ్ కార్మికులంతా కలిసి రోజూ దాదాపు

# డిగ్రీలో 11 కొత్త అప్రెంటిస్‌షిప్ కోర్సులు

## • చివరి ఏడాది రూ.7వేల స్టైపెండ్

**టి మీడియా ,మే 26, హైదరాబాద్ బ్యూరో :**



ఏటా డిగ్రీ పట్టాలతో లక్షలాది మంది విద్యార్థులు బయటకు వస్తున్నారు. కానీ ఉద్యోగం సాధించడంలో మాత్రం వెనుకబడుతున్నారు. దీనికి కారణం తగిన నైపుణ్యాలు లేకపోవడమే. ఇదే అంశాన్ని గుర్తించిన ప్రభుత్వం డిగ్రీ విద్యలో సమూల మార్పులకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగానే డిగ్రీ పట్టాతో పాటు ఉద్యోగాలకు అవసరమైన శిక్షణ ఇవ్వనుంది. అప్రెంటిస్?షిప్? ఎంబెడెడ్? డిగ్రీ ప్రోగ్రామ్స్? (ఏఈడీపీ) కింద 11 కోర్సులను ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి (2026-27) లో ప్రవేశపెట్టినట్లుగా కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన తెలిపారు. డిగ్రీ పూర్తయిన ప్రతి ఒక్కరూ తప్పకుండా వారి చదువుకు తగిన ఉద్యోగాన్ని సాధించేలా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారన్నారు.

**చివరి సంవత్సరం శిక్షణలో రూ.7 వేల స్టైపెండ్**

ఈ క్రమంలోనే డిమాండ్ ఉన్న అప్రెంటిస్?షిప్ కోర్సులను అందుబాటులోకి తెచ్చామని శ్రీదేవసేన వివరించారు. ఐఐటీహెచ్? డైరెక్టర్ ఆచార్య బీఎస్?మూర్తి, సీఐఐ విద్యా సలహాదారు శేఖర్?రెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు. మూడేళ్ల అప్రెంటిస్?షిప్? కోర్సుల్లో చివరి ఏడాదంతా పరిశ్రమలు, కంపెనీలు, పలు సంస్థల్లో శిక్షణను పొందాల్సి ఉంటుందని చెప్పారు. ఆ సమయంలో నెలకు రూ.7వేల చొప్పున స్టైపెండ్?ను చెల్లిస్తారన్నారు. అప్రెంటిస్?షిప్? చేసిన చోటే 80-90 శాతం మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యం పెట్టుకున్నామని చెప్పారు. అందుకు జూన్? 12న సీఎం రేవంత్ సమక్షంలో ఆయా సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్నామన్నారు.

**లక్ష్యం 8 వేల సీట్ల భర్తీ**

దోస్త్ ద్వారా విద్యార్థులు ఏఈడీపీ కోర్సుల్లో చేరొచ్చని, గత ఏడాది 16 రకాల కోర్సుల్లో 6,000 సీట్లుండగా అందులో 1770 మంది చేరారని శ్రీదేవసేన తెలిపారు. ఈసారి మరో 5,000 సీట్లు పెంచామని, మొత్తం 11 వేలల్లో 8 వేల సీట్లు భర్తీ చేయాలన్నది తమ లక్ష్యమని ఆమె వివరించారు. రాష్ట్రంలో 94 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 27 రకాల ఏఈడీపీ కోర్సులుంటాయన్నారు.

**కొత్త కోర్సులివీ : బీఎస్సీ (8 కోర్సులు)**

ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ సర్వీసెస్, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ హార్డ్‌వేర్, ఈ మొబిలిటీ అండ్ బ్యాటరీ, డెయిరీ అండ్ పౌల్ట్రీ మేనేజ్‌మెంట్, హార్టికల్చర్ అండ్ ల్యాండ్ స్కేపింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ టెక్నాలజీ, ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్, ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్

బీకాం : బిజినెస్ ఎనలిటిక్స్ బీఏ(2 కోర్సులు) : యానిమేషన్ అండ్ వీఎఫ్ఎక్స్, ఫిల్మ్ అండ్ టీవీ ప్రొడక్షన్

**కొత్త అవకాశాలను అందిపుచ్చుకొనేలా**

ప్రపంచం రోజురోజుకూ శరవేగంగా మారుతోంది. కృత్రిమ మేధ రాకతో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. విద్యారంగంలో మూస, పాత ధోరణులకు స్వస్తి చెప్పి కొత్త అవకాశాలను అందిపుచ్చుకొనే విధంగా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. సముద్ర గర్భం నుంచి ఆకాశం వరకు అపార అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో మారుతున్నటువంటి ప్రాధాన్యతలు, అవకాశాలను దృష్టిలో ఉంచుకొని కాలానుగుణంగా డిగ్రీలో కొత్త కోర్సులను ప్రవేశపెడుతున్నారు.

విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాలనే సిలబస్?ను పరిశీలించి నిర్ణయాలు తీసుకున్నామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి కొద్దిరోజుల క్రితం తెలిపారు. ఈ క్రమంలో వాటిని అప్?డేట్? చేశామని, దాంతో సత్ఫలితాలు వచ్చాయని అన్నారు. సమాజంలో డిగ్రీ కోర్సు అంటే చాలా చిన్నచూపు ఉందని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన వారే అధికంగా ఈ కోర్సులను చేస్తున్నారని పేర్కొన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్నవారు ఇతర కోర్సులకే ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని, అదే విషయాన్ని తమకు సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసినట్లు తెలిపారు. ఈ డిగ్రీ వ్యవస్థను ప్రస్తుతం ప్రపంచానికి అనుగుణంగా ఉపాధి లభించే విధంగా బలోపేతం చేయాలని ఆదేశించారని ఆయన తెలిపారు.

# ఎబోలా వైరస్ ఎఫెక్ట్

## విజయవాడ విమానాశ్రయంలో స్క్రీనింగ్ పరీక్షలు

**టి మీడియా ,మే 26, విజయవాడ :**




ఆఫ్రికా దేశాల్లో ఎబోలా వైరస్ కేసులు, మరణాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటుంది. అందులో భాగంగా నేడు విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా వైరస్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కేంద్ర పౌర విమానయానశాఖ ఆదేశాల మేరకు విదేశీ ప్రయాణికులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నేడు (మంగళవారం) ఉదయం సింగపూర్ నుంచి తరలివచ్చిన ప్రయాణికులకు రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఆరోగ్య సిబ్బంది ఎబోలా వైరస్ పరీక్షలు చేపట్టారు.తొలిరోజు మొత్తం 185 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్య అధికారి డాక్టర్ సృజన తెలిపారు. ప్రయాణికుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నామని వెల్లడించారు. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల ఆరోగ్య భద్రత కోసం విమానాశ్రయంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

### ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరికలతో

మరోవైపు ఎబోలా వైరస్ రాష్ట్రంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు తక్షణమే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రాలను అప్రమత్తం చేసింది.

### ప్రధాన విమానాశ్రయాలపై నిఘా

కాంగో, ఉగాండా, సూడాన్ వంటి ఎబోలా ప్రభావిత ఆఫ్రికా దేశాల నుంచి వచ్చే ప్రయాణికులకు విమానాశ్రయాల్లోనే ఖచ్చితంగా వైద్య పరీక్షలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయాల్లో నిఘా తీవ్రం చేశారు. ప్రత్యేక హెల్ప్ డెస్కులు, స్క్రీనింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఎబోలా వైరస్ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే లేదా అనుమానం వస్తే, అలాంటి వారిని వెంటనే ప్రత్యేక క్వారంటైన్ కేంద్రాలకు తరలించి వైద్యం అందించనున్నారు. ఏపీలోని ప్రధాన ఓడరేవుల అధికారులు కూడా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి రోడ్డు మార్గాల ద్వారా వచ్చే వారిపై కూడా ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, వైద్య అధికారులకు మంత్రి సత్యకుమార్ ఇప్పటికే ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.

### ఎబోలా వైరస్ లక్షణాలు

ఎబోలా వైరస్ గబ్బిలాల నుంచి మనషులకు సోకుతుంది. ఈ వైరస్ సోకిన వ్యక్తి శారీరక ద్రవాలు, రక్తాన్ని తాకినప్పుడు ఒకరి నుంచి మరొకరికి ఈ వైరస్ వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఈ ప్రాణాంతకమైన ఎబోలా వైరస్ 21 రోజులపాటు రోగిలో సజీవంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. జ్వరం, అలసట, నీరసం, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి, వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు ఎబోలా వైరస్ సోకిన వారిలో కనిపిస్తాయి.

# 'తప్పు నాదే క్షమించండి'

## • సస్పెన్షన్ తర్వాత ఆర్టీసీ డ్రైవర్ పశ్చాత్తాపం



**టి మీడియా ,మే 26, విజయవాడ :** ప్రాణాలు గాల్లో పెట్టాడు. ఇప్పుడు పశ్చాత్తాపపడుతున్నాడు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ బస్సు నడిపిన ఆర్టీసీ డ్రైవర్ సస్పెన్షన్ తరువాత విడుదల చేసిన వీడియో ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియోలో తప్పు నాదే నన్ను క్షమించండి అంటూ డ్రైవర్ కేవీ రావు కన్నీటి వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్? అవుతోంది.రెండు చేతులతో స్టీరింగ్ పట్టి అప్రమత్తంగా నడపాల్సిన ఆర్టీసీ డ్రైవర్ ఒకచేత్తో ఫోన్ మాట్లాడటానికే ప్రాధాన్యత ఇచ్చాడు. తోటి సిబ్బంది వారించినా, ప్రయాణికులు భయంతో కేకలు వేసినా వినకుండా నిర్లక్ష్యంగా బస్సు నడిపిన ఘటన కృష్ణా జిల్లా దివిసీమ అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై అధికారులు సదరు డ్రైవర్‌ను సస్పెండ్ చేయగా, ప్రస్తుతం అతను పశ్చాత్తాపంతో వీడియో విడుదల చేయడం గమనార్హం.

### స్థానికుల కథనం ప్రకారం

కోడూరు నుంచి విజయవాడ వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఈ బాధ్యతారాహిత్యం చోటు చేసుకుంది. బస్సు డ్రైవర్ కేవీ రావు సుమారు గంటపాటు సెల్‌ఫోన్‌లో సరదాగా మాట్లాడుతూ, సింగిల్ హ్యాండ్‌తో బస్సు నడిపాడు. ఒకచేత్తో ఫోన్ పట్టుకుని, మరోచేత్తోనే డ్రైవింగ్ చేస్తూ, హారన్ కొడుతూ ప్రయాణికుల ప్రాణాలను గాల్లో పెట్టాడు. బస్సులో ఉన్న కండక్టర్ వై.ఎల్ బాబు సైతం డ్రైవర్‌ను వారించినా ఫలితం లేకపోయింది. డ్రైవర్ నిర్లక్ష్యానికి భయభ్రాంతులైన ప్రయాణికులు బస్సు ఆపితే దిగిపోతామని బతిమాలినా డ్రైవర్ వినలేదు. దీంతో ప్రాణభయంతో కొందరు ప్రయాణికులు కంకిపాడు వద్దే బస్సు దిగిపోయారు. ఏదైనా ప్రమాదం జరిగి ఉంటే బాధ్యులు ఎవరంటూ ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి డ్రైవర్ కేవీ రావును సస్పెండ్ చేయడంతో, తాజాగా అతను తీవ్ర భావోద్వేగంతో కూడిన ఒక క్షమాపణ వీడియోను విడుదల చేశాడు.